ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ బోలార్డ్స్ ఏర్పాటు

శంకర్‌పల్లి, జనవరి 23, ప్రభాతవార్త:

ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ బోలార్డ్స్‌ను చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులు గురువారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్.వెంకటేశం మాట్లాడుతూ.. నేషనల్ హైవే రోడ్డు ముడిమ్యాల గేట్ నుంచి చిట్టెంపల్లి గేట్ వరకు, శంకర్‌పల్లి చేవెళ్ల వెళ్లే రోడ్డు, శంకర్‌పల్లి హైదరాబాద్ వెళ్లే రోడ్డుపై, శంకర్‌పల్లి తంగడపల్లి వెళ్లే రోడ్డు, చేవెళ్ల షాబాద్ వెళ్లే రోడ్డుపైన రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని యూటర్న్‌లు రోడ్డు మలుపుల వద్ద విలేజ్ గేట్ల వద్ద ట్రాఫిక్ బొల్లార్డ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు మూల మలుపుల వద్ద, గ్రామాల స్టేజీల వద్ద వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. వాహనదారులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

మందకృష్ణకు మద్దతునిద్దాం

-బిసి నేత దరువు అంజన్న

శంకర్‌పల్లి, జనవరి 23, ప్రభాతవార్త:

ఆది జాంబవంతుని వారసులు ఈదేశ మూలవాసులైన మాదిగలు వెనుకబడ్డ మాట వాస్తవమని బిసి కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న అన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లోజరిగిన పత్రికావిలేకరులసమావేశంలో అంజన్న మాట్లాడుతూ, ఇప్పటి వరకువేసిన అన్నికమిషన్లు ఎస్సి ఎబిసిడివర్గీకరణ జరగవలసిందే అని చెప్పినప్పటికీ, సుప్రీంకోర్టుసైతం చెప్పినప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ఇప్పటికీ అమలు చేయలేదని అందుకే ఫిబ్రవరి 7న హైదరాబాద్‌మహానగరంలో మందకృష్ణమాదిగ తలపెట్టిన లక్షడప్పులు వేలగొంతుల మహా ప్రదర్శనకు బిసిలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డిజిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్‌కుమార్‌మాదిగ, శంకర్‌పల్లి మండలం అధ్యక్షులు బండ్లగూడ శ్రీనివాస్, లక్ష్మణ్,సంజీవ్,రామ్‌చందర్,మారయ్యమాదిగ,ప్రవీణ్‌యాదవ్,ప్రవీణ్,హరిష్ పాల్గొన్నారు.

వాడి, వేడిగా గ్రామసభలు

-అధికారులను నిలదీసిన ప్రజలు

అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

మేడ్చల్, జనవరి 23. ప్రభాతవార్త:

మేడ్చల్ మండలంలో గురువారం కొనసాగిన ప్రజాపాలన గ్రామసభలు వాడి వేడిగా జరిగాయి. మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో నిర్వహించిన సభలో ప్రజల ఆగ్రహానికి సమాధానం చెప్పలేని అధికారులు మధ్యలోనే వెళ్లిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామసభ ప్రారంభంకాగానే అధికారులు ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్ కార్డులు, రైతుభరోసా లబ్దిదారుల జాబితాలోని పేర్లు చదవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తూ మూకుమ్మడిగా వేదికవద్దకు వచ్చి పేర్లను ఎలా ఎంపికచేశారని అధికారులను నిలదీశారు. అర్హులైనవారికి కాకుండా అనర్హులకు వచ్చాయని అరుపులు, కేకలతో రసాభాస చేశారు. జాబితాలో పేర్లు రానివారు తిరిగిదరఖాస్తు చేసుకోవాలని చెప్పూ అధికారులు వెళ్లిపోయారు. కాగా సంవత్సరం క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సమయంలో హామీలుగుప్పించి ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు తీసుకుని, తిరిగి కొత్తగా దరఖాస్తులు తీసుకోవడమేమిటని మండిపడ్డారు. అయితే మంతెన ఇన్ఫ్రారియల్‌ఎస్టేట్‌సంస్థ సుమారు 40ఎకరాల్లో ఫార్మ్ లేఅవుట్‌పేరుతో ప్రభుత్వానికి ఎలాంటిటాక్స్‌లు చెల్లించకుండా గ్రామ పంచాయతీ అనుమతి కూడా లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన ఆభూములను వ్యవసాయ భూములుగానే చూపించడం శోచనీయమని మండల బిజెపి నాయకులు మాజీసర్పంచ్ పోచయ్య ముదిరాజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మండలపరిధి నూతనకల్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో గందరగోళం నెలకొంది. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులు కానివారిపేర్లను ప్రకటించడంతో గ్రామస్థులు ఒక్కసారిగా అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలీసులు జోక్యం చేసుకొని గ్రామస్థులను శాంతింపజేసే ప్రయత్నంచేశారు. కాగా ఇళ్లు ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్ల కోసం పేరు రాస్తారా అని అధికారులను నిలదీశారు.

దివ్యాంగులకు సబ్సిడీ రుణాలు

-మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 23, ప్రభాతవార్త:

దివ్యాంగులకు 2024-25సంవత్సరానికి గాను ఆర్థిక పునరావాసపథకం ద్వారా స్వయం ఉపాధి, పునరావాసం, చేతివృత్తులు, కుటీరపరిశ్రమలు పెట్టుకోవటానికి నాన్‌బ్యాంక్ లింకేజీ యూనిట్ల కొరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు, ఆసక్తి ఉన్న దివ్యాంగులు ఈనెల 23నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కె.స్వర్ణలత ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కలెక్టరేట్ ప్రాంగణంలో రంగవల్లి పోటీలు

ముగ్గులను పరిశీలిస్తున్న డిఆర్ఓ హరిప్రియ, పలువురు అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 23, ప్రభాతవార్త:

జాతీయ ఓటరు దినోత్సవం (ఈనెల 25) సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు మహిళా ఉద్యోగులు ముగ్గులపోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మేడ్చల్ జిల్లాకలెక్టరేట్ ముందు జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటరు ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను పెంపొందించటం కొరకు ముగ్గుల పోటీలను మహిళా ఉద్యోగులకు నిర్వహించారు. కలెక్టరేట్‌లోని 16శాఖలకు సంబంధించిన మహిళా ఉద్యోగులు ఈపోటీలలో పాల్గొని ముగ్గులను వేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థ, జిల్లా మహిళాసమాఖ్య, జిల్లా పంచాయతీ కార్యాలయం, రెవెన్యూ, పశుసంవర్ధకశాఖ, ఆరోగ్యశాఖ, స్త్రీ, శిశుసంక్షేమ, వికలాంగుల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లాస్థాయి అధికారులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి రంగురంగుల ముగ్గులను పరిశీలించి మొదటి ప్రాధాన్యతలో పశుసంవర్ధకశాఖ, రెండవ ప్రాధాన్యతలో రెవెన్యూ శాఖ, మూడవ ప్రాధాన్యతలో గ్రామీణాభివృద్ధిసంస్థలకు బహుమతులు అందించటానికి ఎంపికచేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు సాంబశివరావు, వినోద్‌కుమార్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు రానివారు ధరఖాస్తు చేయండి

వార్డుసభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

ఘట్‌కేసర్, జనవరి 23, ప్రభాతవార్త:

ఇందిరమ్మఇళ్లు, రేషన్‌కార్డులు రానివారు తిరిగి వార్డుసభల్లో ధరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.చంద్ర శేఖర్‌గుప్త, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, షేక్‌జహంగీర్, బండారి వసంత, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు,కుతాడి రవీందర్, అధికారులు వినయ్‌కుమార్, వెన్నెల, యోగిత, అమ్జద్‌అలీ, బాబు, పురుషోత్తం, బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు షాషాబేగం, శివప్రదీప్‌రెడ్డి, ఆశ్రఫ్, వాజిద్, కుమార్, అస్లామ్, ఫయిమ్, విజయ్ పాల్గొన్నారు.

కొత్త మున్సిపల్ భవనానికి నిధులు తెస్తా

ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి



శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

శంకర్‌పల్లి, జనవరి 23, ప్రభాతవార్త:

శంకర్‌పల్లి మున్సిపల్ కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డిజిల్లా శంకర్‌పల్లి మున్సిపల్‌పాలకవర్గం చివరిసమావేశం గురువారం చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ శంకర్‌పల్లి మునిసిపాలిటీ పరిధిలోని 15వార్డులలో సుమారు 92కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. రెండుకోట్ల అభివృద్ధి పనులకు మున్సిపల్ సభ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు మహేందర్‌రెడ్డి ప్రకటించారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీ ప్రస్తుత భవనం సరిపోవడంలేదని కొత్త భవన నిర్మాణం కోసం ఇప్పటికే స్థలాన్ని గుర్తించడం జరిగిందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులమంజూరు కొత్త భవన నిర్మాణం పనులు ప్రారంభమయ్యేటట్లు చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. మున్సిపల్ పరిధిలోని శంకర్‌పల్లి, బుల్కాపూర్ గ్రామాలలో ప్రస్తుతం కొనసా గుతున్న స్మశానవాటికలు సరిపోవడం లేదని కొత్తగా స్మశానవాటికలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. శంకర్‌పల్లి మునిసిపాలిటీ పాలకవర్గం సభ్యులు ఐదుసంవత్సరాలు ఎంతో సమన్వయంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు విలువలతో కూడిన రాజకీయ జీవితంలో కొనసాగితే మంచి భవిష్యత్తు ఉంటుందని, పదవి ఉన్నా లేకున్నా ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉంటే ప్రజలు మనల్ని అభిమానిస్తారని స్పష్టంచేశారు. త్వరలోనే స్థానికసంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రానుందని, బిసి భవన్‌కు స్థలం కేటాయిస్తే ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో నిధులు మంజూరుచేసి భవననిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాలకవర్గం సభ్యుల పదవీకాలం ముగిసిన అనంతరం కూడా అధికారులు,నాయకులు, ప్రజలు సమన్వయంతో పట్టణ అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. జనవరి 26వ తేదీ నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు రానివారు తిరిగి దరఖాస్తుచేసుకోవాలని సూచించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు ఏడాదికి పంట పెట్టుబడి సహాయం కింద రూ.12వేలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. రంగారెడ్డిజిల్లాలో 1,300మంది రైతులకు ఇప్పటికే 770కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని, ఇంకా కొంతమందికి కాలేదని సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులందరికీ మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలో 20000మంది రైతులకు 1085కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి చీఫ్ విత్ మహేందర్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, వైస్‌చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్ల పనితీరు చాలా బాగుందని వారికి సహకరించిన అందరికీ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా మున్సిపల్ పరిధిలో పనులు పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో ఇప్పటివరకు సుమారు 92కోట్ల నిధులతో మునిసిపాలిటీని అభివృద్ధి చేయడం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

కొడంగల్, జనవరి 23, ప్రభాతవార్త:

ప్రభుత్వం నుంచి మంజూరైన నిర్మాణ పనులకు వెంటనే గ్రౌండింగ్ చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. గురువారం కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో కొడంగల్ అభివృద్ధి, నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వికారాబాద్, నారాయణపేట్ జిల్లా కలెక్టర్‌లు ప్రతీక్ జైన్, శిక్తాపట్నాయక్‌లు సంబంధితశాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్‌లు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే మంజూరైన వివిధ నిర్మాణ పనులను వెంటనే మొదలు పెట్టాలని సూచించారు. మంజూరైన బిసి గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాల నిర్మాణ పనులను వెంటనే మొదలుపెట్టాలని తెలిపారు. బొంరాస్‌పేట్, గుండుమాల్ మండలాల్లో చేపట్టే సమీకృత పాఠశాలల భవనాలను వారంలోపు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆర్‌అండ్‌బి ద్వారా చేపట్టే పనులను వెటర్నరీ, వైద్య కళాశాలలకు సంబంధించిన పనులను కూడా త్వరలో మొదలు పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈసందర్భంగా వెటర్నరీ, వైద్యకళాశాల భవనాల మ్యాప్‌లను వారు పరిశీలించారు. ఈసమావేశంలో తాండూర్ సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్,అసిస్టెంట్‌కలెక్టర్ ఉమాహరత్,కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, నారాయణపేట్ ఆర్డీఓ రాంచందర్, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్ఈ వసంత్‌నాయక్, ఈడబ్ల్యుఐడిసి ఈఈ వైవి.రాంకుమార్, డిఈ రాజు, ఇంజనీరింగ్ విభాగం ఈఈ, డిఈలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయం చేకూరుస్తాం

-పరిగి శాసనసభ్యులు టి.రామ్మోహన్‌రెడ్డి

గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి

కుల్కచర్ల, జనవరి 23, ప్రభాతవార్త:

అర్హులందరికీ లబ్ధి చేకూర్చేవిధంగా కాంగ్రెస్‌ప్రభుత్వం ఎల్ల ప్పుడు ముందుంటుందని పరిగి శాసనసభ్యులు టి.రామ్మో హన్‌రెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అనుగుణంగా ఆరు గ్యారెంటీలను పూర్తిచేయడానికి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను మరికొద్దిరోజుల్లో పూర్తి చేసేవిధంగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌పార్టీలో ప్రతి ఒక్క నాయ కుడు పేదల కోసమే పనిచేస్తారని పేదలకు లబ్ధి చేకూరడం కొరకు అహర్నిశలు కృషిచేస్తారని ఆయన తెలియజేశారు.

ఈకార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బోలసని భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్‌కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, బ్లాక్‌బి అధ్యక్షుడు కర్ర భరత్‌కుమార్, ప్రధానకార్యదర్శి గోపాల్ నాయక్, యువనాయకుడు కుమార్‌స్వామి, మాజీ ఎంపిటిసి ఆనందం, మాజీ ఎంపిపి ఆంజనేయులుగౌడ్, జలీల్‌పాషా, కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామప్రజలు మహిళలు పాల్గొన్నారు.

కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గౌరవం దక్కుతుంది

-చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మండల అధ్యక్షుడు రమేష్‌ని సన్మానిస్తున్న ఎంపి

కొత్తూర్, జనవరి 23, ప్రభాతవార్త:

బిజెపి సంవిధాన్ గౌరవ అభియాన్‌లో కొత్తూర్ బిజెపి మండల అధ్యక్షుడికి అరుదైన గౌరవం దక్కింది. బుధవారం మహేశ్వరం నగరం గ్రామంలో మాజీ ఎంపిపి వెంకటేష్ ఫాంహౌస్‌లో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిజెపి పార్టీ సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా కొత్తూర్ మండలం ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు మంగలి రమేష్‌కు అరుదైన ఘనత దక్కింది. పార్టీలో చురుకుగా పనిచేస్తున్న రమేష్ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం మరింత కష్టపడి పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈనెల 22,23,24 తేదీల్లో మండలంలో ఉన్న అన్ని దళితవాడలోకి వెళ్లి భారతరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ని బిజెపి ఏ విధంగా గౌరవించిందని అనే విషయాలను అన్ని దళితవాడల్లోను చెప్పాలని అదేవిధంగా ఈనెల 26న జరగబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా అపకాశం ఉన్న ప్రతి దగ్గర అంబేద్కర్ గురించి అంబేద్కర్‌కు బిజెపి ఇచ్చిన గౌరవం గురించి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేసిన మోసం గురించి తప్పకుండా చర్చించాలన్నారు. బిజెపికి దళితులు దూరం అనే నినాదాన్ని ఖండిస్తూ ప్రతి దళితులతో మాట్లాడి వారి మనసులో ఉన్న చెడు అభిప్రాయాన్ని పటాపంచలు చేయాలని కోరడం జరిగింది. బిజెపి దళిత పార్టీ, దళిత సంఘాల నాయకులు కావచ్చు, అదేవిధంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు దళితవాడల్లోకెళ్లి ఇన్నిరోజులు కాంగ్రెస్ ప్రచారం చేసిన అబద్ధాలు ఖండించి ప్రజలకు నిజాలు తెలియజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆశోక్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, కె.మనోహర్ రెడ్డి, హరిభూషణ్, రఘురాం, కుమార్, మాణిక్యం పాల్గొన్నారు.

జిల్లాలో పర్యటించిన కుటుంబసంక్షేమశాఖ సంచాలకురాలు

జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్‌ను కలిసిన కుటుంబసంక్షేమశాఖ సీనియర్ ప్రాంతీయ సంచాలకురాలు డాక్టర్ అనురాధ మెడోస్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 23, ప్రభాతవార్త:

జిల్లాలో గురువారం భారతప్రభుత్వ కుటుంబసంక్షేమశాఖ సీనియర్ ప్రాంతీయ సంచాలకురాలు డాక్టర్ అనురాధ మెడోస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం అధికారులతో కలిసి వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు. వైద్యవిద్యార్థులతో మాట్లాడారు. వైద్య విద్యార్థులకు వైద్యవిద్యతో పాటు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేల ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి వైద్యవిద్యార్థులకు వివరించాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు. అనంతరం పాలిటివ్ కేర్ విభాగాన్ని సందర్శించి దీర్ఘకాలికవ్యాధులతో బాధపడుతూ అవసానదశలో ఉన్న రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం మహావీర్ వైద్యకళాశాలను సందర్శించి కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, కోఆర్డినేటర్‌లతో వైద్యకళాశాలలో అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మహావీర్ ఆస్పత్రిలో నిర్ధారించే టిబి కేసులకు ఉచితంగా అందించే టిబి మందులను అందించాలని సూచించారు. లెప్రసి కేసులను నిర్ధారిస్తే కేసు చుట్టూ ఉండే 50 ఇండ్లలో సర్వేలెన్స్ నిర్వహించాలని, మహావీర్ ఆస్పత్రిలో జరిగే ప్రసవాలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని తెలిపారు. జన్మించిన శిశువులకు బర్త్‌డోస్ వ్యాక్సిన్‌లను ఇవ్వాలని, జిల్లావైద్యఆరోగ్యశాఖ కార్యాలయం నుండి నెలవారీగా ఇండెంట్ పెట్టుకుని తీసుకోవాలని అన్నారు. తాత్కాలిక కుటుంబనియంత్రణ పద్ధతులైన కండోమ్, నోటి మాత్రలు లాంటివి ఉచితంగా అందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎప్పటికప్పుడు వచ్చే అన్ని మార్గదర్శకాలను ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలలతో తూచ తప్పక పాటించాలన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌ను కలిశారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 23, ప్రభాతవార్త:

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని గురువారం తాండూరులోని నేతాజీ విగ్రహందగ్గర నేతాజీక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా క్లబ్‌సభ్యులు, ప్రజలు నేతాజీకి నివాళులర్పించి ఆయన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. క్లబ్ వ్యవస్థాపక సభ్యులు సాంభూరి సోమశేఖర్, జీటం సిద్దులు మాట్లాడుతూ, నేతాజీ స్వతంత్రపోరాట స్ఫూర్తితో భారతప్రజలందరినీ ఏకంచేసి బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా నడిపిన స్ఫూర్తిని తీసుకుని తాండూరు నేతాజీ యూత్‌క్లబ్‌ను స్థాపించామని అన్నారు.

ఈ కార్యక్రమంలో నేతాజీ క్లబ్ సభ్యులు కోడింసిద్దు, ఘనోపూర్ శంకర్, కోట. రాజశేఖర్, కుమార్, రాజశేఖర్, సందీప్, గౌరీశంకర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

మేడ్చల్, జనవరి 23. ప్రభాతవార్త:

ఉరి వేసుకుని ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో నివాసముంటున్న అశ్విని (24) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మోటార్ సైకిల్‌ని ఢీకొట్టిన కారు ఒకరు మృతి

పరిగి, జనవరి 23, ప్రభాతవార్త:

పరిగి పట్టణంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ముందు మోటార్ సైకిల్‌ను కారు ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతిచెందారు. వివరాల్లోకి వెళితే పరిగిమండలం పోల్కంపల్లి గ్రామానికిచెందిన బాయికాడ చిన్న బుచ్చయ్య, అదే గ్రామానికిచెందిన గణపురం శ్రీనివాస్ పొలానికి ఎరువులు కొనడానికి పరిగి వెళ్లగా, పెట్రోల్ కోసం మోటార్ సైకిల్‌ను మలుపుతుండగా, వెనుక నుండి అతివేగంగా టిఎస్ 07 జేఈ1876 నంబర్‌గల కారు ఢీకొట్టిందని, విషయం తెలుసుకున్న బుచ్చయ్య కుమారుడు శ్రీశైలం ఘటనాస్థలానికి చేరుకుని, 108లో వికారాబాద్‌లోని ఈషా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ చిన్న బుచ్చయ్య మృతిచెందాడని, తీవ్రగాయాలైన శ్రీనివాస్ అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, బుచ్చయ్య మృతికి కారణమైన కారు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్లో శ్రీశైలం ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సంతోష్ తెలిపారు.

మూడో రోజుకు చేరుకున్న ప్రజాపాలన గ్రామసభలు

మాదిరెడ్డిపల్లిలో వృద్ధురాలి ద్వార దరఖాస్తును స్వీకరిస్తున్న చీఫ్ విప్

వీర్లపల్లి శంకర్ కు స్వాగతం పలుకిన మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్

దరఖాస్తులు స్వీకరించి సభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ డ్యానియెల్,

తలకొండపల్లిలోర్వహిస్తున్న గ్రామసభలు

షాబాద్‌లో నిర్వహిస్తున్న గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

నవాబు పేటలో..

నవాబుపేట జనవరి 23,ప్రభాతవార్త : ప్రభుత్వం ఈ నెల 26 నుండి రైతులకు రైతుభరోసా పథకం ద్వారా ఎకరాకు 12000 వేల రూపాయలను వారి ఖాతాల్లో జమచేయనున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి చెప్పారు. మండల పరిధిలోని మాదిరెడ్డిపల్లిలో గురువారం చెవేళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని అన్నారు. 26 నుండి రైతు భరోసాతో పాటు ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు అర్హులందరికీ అందుతాయని ఆయన చెప్పారు. జిల్లాలో లక్ష తొమ్మిది వేల మంది రైతులకు 850 కోట్ల రూపాయల పంట రుణమాఫీ చేసిందని తెలిపారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులకు కూడా రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. చెవేళ్ళ నియోజక వర్గంలో 20 వేల మంది రైతులకు 185 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని చెప్పారు. నవాబుపేట మండలానికి చెందిన 6237 మంది రైతులకు 43 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని అన్నారు. రంగారెడ్డిరీజియన్‌లో మహాలక్ష్మీ పథకం ద్వారా 2 కోట్ల 70 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని అందుకుగాను ఆర్టీసికి ప్రభుత్వం ద్వారా 98 కోట్ల రూపాయలు చెల్లించనునట్లు చెప్పారు.

ఎమ్మెల్యే కాలెయాదయ్య మాట్లాడుతూప్రజాపాలనలో అందిన ప్రతిదరఖాస్తును అధికారులు నిశితంగా పరిశీలించిఅర్హులను గుర్తించి పథకాల కోసం ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఇందులో ఏలాంటి అనుమానాలకు తావులేదన్నారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్నందుకు ఆయన ప్రజలకు అభినందనలను తెలిపారు. అధికారులు కూడా సమయపాలన పాటించి కార్యక్రమాన్ని విజవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ జయరాం, ఎంపిడివో అనురాధ, ప్రత్యేకాధి కారులు తహశీల్దార్ జయరాం, ఉపతహశీల్దార్ శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు రాజ్యలక్ష్మీ, ప్రవీణ, పరలక్ష్మీ, వేణుకుమార్, శోభ, గీత, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

చెగూరులో..

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఘన స్వాగతం పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ (నందిగామ, జనవరి 23, ప్రభాత వార్త) నందిగామ మండలం చెగూరు గ్రామంలో ప్రత్యేకాధికారి రాజేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు విచ్చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ భారీ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. తమ అభిమాన నేత చేగూరుకు చేరుకోగానే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పసుల బుచ్చ య్య, మంకాల శ్రీశైలం, బుయ్యని వీరేందర్ గౌడ్, ఆవుల శివ, భాస్కర్,,పబ్బే శ్రీశైలం. వెంకట చారి,గుండాల వేణుగోపాల్, సాములయ్య, నరేందర్, ఎంరాజుగౌడ్, ధరూర్ సతీష్‌గౌడ్, సాలయ్య,పసులపాండు, సాములయ్య,మంగలి యాదగిరిన్నారు.

చీగూర్ లో బాలమ్మకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే

నందిగామ, జనవరి 23, ప్రభాతవార్త :పెద్దమ్మ కంగారు పడకు, నీ సమస్య పరిష్కరిస్తా.. సమస్యలు తీర్చడానికి అధికారులు మీ ముందుకు వచ్చారు. అధైర్య పడొద్దని చేగూరు గ్రామానికి చెందిన కొంగరి బాలమ్మకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సర్ది చెప్పి సముదాయించారు. ప్రజా పాలన గ్రామసభలో భూమికి సంబంధించిన పంచాయతీని కొంగర బాలమ్మ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎన్నోఏళ్లనుండి తనను ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామసభలో రసాభాస చేస్తుండగా ఎమ్మెల్యే ఎంతో ఓపికతో బాలమ్మను దగ్గరికి పిలిపించుకొని, ఆమె సమస్యను అక్కడున్న రెవెన్యూ అధికారులకు చెప్పి న్యాయం చేయిస్తానని ఆమెకు భరోసా ఇచ్చి ధైర్యం కల్పించడం అక్కడున్న వారందరికి ఆశ్చర్యం కలిగించింది.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి జనవరి 23; ప్రభాతవార్త;

తలకొండపల్లి మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభలు మూడవరోజు కొనసాగాయి. మండలంలోని మెదక్ పల్లి, లింగరావుపల్లి, పడకల్, అంతరం, కోరింతకుంట తండా, గౌరిపల్లి, పడమటి తండా, గడ్డమీదతండ, పెద్దూర్ తండా లలో గురువారం నాడు గ్రామసభలు నిర్వహించారు. ఆయా సభలకు స్పెషల్ ఆఫీసర్లు అధికారులు పాల్గొని గ్రామ ప్రజల నుంచి వచ్చిన వినతులను సేకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని రైతులు గ్రామస్తులు మాట్లాడుతూ తాము దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు ఇండ్లు తమకు రాలేదని, ప్రభుత్వం కొంతమందిని లబ్ధిదారులుగా గుర్తించిందని పలువురు ఆవేదన వ్యక్తపరిచారు. ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు మళ్ళీ అర్హత గల లబ్ధిదారులు తమకు దరఖాస్తులు అందజేస్తే పరిశీలించిచర్యలు తీసుకోనున్నట్లువారి సందర్భంగా సముదాయించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్‌లు తహసిల్దార్ నాగార్జున, ఎంపిడిఓ శ్రీకాంత్, ఏవో రేణుక చక్రవర్తి, ఎంపీఓ రఘు, సింగల్ విండో చైర్మన్‌గట్లకేశ్వర్ రెడ్డితోపాటు ఆయాగ్రామలమాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలకు అర్హులైన అందరికీ అందజేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మండలంలోని షాబాద్ మండల కేంద్రంతోపాటు రుద్రారం, చందన్ వెల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రజల సంక్షేమం కోసం పదేళ్ల తర్వాత వస్తున్న పండగ ప్రజాపాలన గ్రామసభలన్నారు. జనవరి 26 నుండి అమలయ్యే రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత గల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల్లో జరుగుతోందన్నారు.

అర్హతగల వారిని గుర్తించి సంక్షేమ ఫలాలు అందజేసేందుకు గ్రామసభలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు.

ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కచ్చితంగా సంక్షేమ ఫలాలు అందజేస్తామన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక అధికారులు గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాల సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సర్దార్ నగర్ ఏఎంసి చైర్మన్ సురేందర్ రెడ్డి, తాసిల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ అపర్ణ, ఏవో వెంకటేశం, డిటి మధు, సర్దార్ నగర్ ఏఎంసి డైరెక్టర్ అక్బర్ పాషా, మాజీ ఎంపీటీసీలు రవీందర్, అశోక్, నాయకులు రాహుల్ గుప్తా, చంద్రయ్య, గౌరీశ్వర్, పహిల్వాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

కడ్తాల్‌లలో..

కడ్తాల్, జనవరి 23, ప్రభాతవార్త: ఎన్నికలలోప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో గురువారం పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసాను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.అర్హులైన ప్రతిఒక్కరుగ్రామసభలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీలు తీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తామని, కల్వ కుర్తి ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం మన అందరి ఆదృష్టమని, ఎక్కడ లేని విధంగా ప్రజల సౌకర్యం కోసం, కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బీటీ రోడ్ల ఏర్పాటుకు నిధులును మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంద్వారానే అభివృద్ధి సాధ్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీ పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, అమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో సుజాత, ఇన్స్పెక్టర్ శివప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్, శేఖర్ గౌడ్, నరేష్ నాయక్, హిరసింగ్, జోహార్ లాల్, అదికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

కోటిపల్లిలో ..

కోటిపల్లి,జనవరి 23,ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించెందుకు సిద్ధంగా ఉందని ప్రజలు ఏవరు ఆందోళన చెందవద్దని ఎంపీడీఓ డ్యానియెల్ అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బుగ్గపూర్, మోత్కుపల్లి, కోట్‌పల్లి, నాగసాన్‌పల్లి, బార్వాద్, గ్రామాలల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించెందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతుభరోసాకు సంబంధించి మొత్తం, 45, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి 147, కోత్త రేషన్‌కార్డులు, కోసం 437, రేషన్‌కార్డు యాడింగ్ కోసం 290, ఇందిరమ్మ ఇండ్లు కోసం,259, దరఖాస్తులు వచ్చాయని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, కారోబార్ అశోక్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు :ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చేగూరు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, జనవరి 23, ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, పేదోడికి ఒక ఇల్లు కూడ ఇవ్వలేదని, సంక్షేమ పథకాల్లో రాజకీయాలు వద్దని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గురువారం నందిగామ మండలం చేగూరు గ్రామంలో ప్రత్యేక అధికారి రాజేశ్వర్ అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి పేదవాడికి రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసానాలుగుబతకాలకు లబ్ధిదారుల ఎంపిక క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించారని చెప్పారు. టిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో దోచుకొని, దాచుకోవడమే పనిగా పెట్టుకొని రాష్ట్రాన్ని విధ్వంసం చేసి అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్లో ప్రశ్నించే తత్వాన్ని తీసుకొచ్చారని కితాబిచ్చారు. అంతకుముందు అంతిరెడ్డిగూడ ప్రజా పాలనలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సరిత, ఎంపీడీవో సుమతి, మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు, నాయకులు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, దేపల్లె శంకరయ్య గౌడ్, పసుల బుచ్చయ్య, కావలి కృష్ణ , బుయ్యని వీరేందర్ గౌడ్,ఎం శ్రీనివాస్ గౌడ్, నీరటి రవీందర్, మంకాల శ్రీశైలం, ఆవుల శివ, తుమ్మల నరసింహులు, జట్ట శ్రీశైలం, మల్లపూర్ యాదయ్య, సాములయ్య, నరేందర్, సాలయ్య, పసుల పాండు, భాస్కర్, పబ్బే శ్రీశైలం, బుగ్గ నరసింహులు, కూతురు పాండు, వెంకటాచారి, అమృత, పాల్గొన్నారు.

బాధితుల పక్షాన బిజెపి పోరాటం

కొర్రెముల ఏకశిల నగర్ వెంచర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపిపి వై. సుదర్శన్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ ఏకశిల నగర్‌వాసుల బాధితులకు అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఏకశిల నగర్‌లో గురువారం రోజున బీజేపీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు బస్వరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ఏకశిలా నగర్ బాధితుల తరపున బీజేపీ పోరాటం చేస్తుందని అన్నారు. బాధితులకు అండగా ఉండేందుకు వారికి సంఘీభావం తెలుపేందుకు ఎంపీ ఈటల రాజేందర్ ఈ నెల 21 వ తేదిన పర్యటించినట్లు తెలిపారు. వాస్తవాలు తెలుసుకుని బాధితుల పక్షాన పోరాడేందుకు ఎంపీ రాగా రీయల్ వ్యాపారి అనుచరులు ఇక్కడ సమావేశం ఏర్పాటు చేసుకోకుండా ఆటంకం కల్పించడం, బాధితులతో కలిసి బీజేపీ నాయకులు సమావేశం ఏర్పాటు చేసిన కొద్ది దూరంలోనే రియల్ వ్యాపారి అనుచరులు ఉండటంతో అటుగా వెంచర్ చూసేందుకు వెళ్లిన ఎంపీ ప్లాట్ల కొనుగోలుదారులకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక ఓ వ్యక్తిపై చెంపె కొట్టాడని అన్నారు. రియల్ వ్యాపారి గత కొన్నేండ్లుగా భూ వ్యాపారం చేస్తూ పేద ప్రజల భూములు, ప్లాట్లు లాక్కుంటున్నాడని అన్నారు. పేదలకు జరుగుతున్నా అన్యాయం పట్ల బీజేపీ ఆధ్వర్యంలో పోరాడుతామని అన్నారు. విలేకరుల సమావేశంలో ఘట్‌కేసర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కె. మహీపాల్‌రెడ్డి, ప్లాట్ల బాధితులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏకశిల నగర్ బాధితులను పరామర్శించిన సిపిఎం నేతలు

కొర్రెముల ఏకశిల నగర్ ప్లాట్ల బాధితులను సీపీఎం నాయకులు గురువారం సందర్శించి పరామర్శించారు. సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి సబిత ఏకశిల నగర్‌లో పర్యటించారు. ప్లాట్ల బాధితులను కలిసి వారికి అండగా ఉంటామని అన్నారు. బిల్టర్ వెంకటేశ్ కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రియల్ వ్యాపారి ప్లాట్లు అయిన భూములను దొంగచాటుగా కొనుగోలు చేసి తనంతరం పాస్‌బుక్‌లు సృష్టించి బ్యాంకులో 40 కోట్లు రుణం తీసుకున్నా ల్యాండ్ గ్రాంబర్‌పై చీటింగ్ కేసు నమోదు చేసి జైలుకు పంపించాలని వారు డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటామని అన్నారు

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

షాద్‌నగర్‌లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 23 : ఈ ప్రపంచంలో జయంతి తప్ప వర్ధంతి లేని మహనీయుడు, మహాయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పలువురు కొనియాడారు. గురువారం నేతాజీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని కాలేజీ రోడ్డులో గల సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, అగ్గనూరు బస్వం, కౌన్సిలర్ సర్వర్ పాష, యువ నేతాజీ యూత్ గౌరవ అధ్యక్షుడు వన్నాడ వెంకటేష్ గౌడ్, శ్రీధర్ రాజు, కుమార్, అగ్గనూరు నందు, అగ్గనూరు రాజు, జగదీష్, శివకుమార్, గాజుల శేఖర్, రాజేష్, శంకరయ్య, శివనారాయణ, రమేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు

కడ్తాల్ జనవరి 23, ప్రభాత వార్త: కడ్తాల్ పట్టణంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను గురువారం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షులు సిలివేరు మాధవులు, రావుల కుమార్‌గౌడ్, వెంకటేష్,యువజనసంఘం నాయకులు పాల్గొన్నారు

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి...

యాచారం,జనవరి 23,ప్రభాతవార్త : ప్రమాదవశత్తు ద్విచక్ర వాహనం పై నుండి పడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. యాచారం పోలీసులు తెలిపినవివరాల ప్రకారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన గోరేమియా మంగళవారం స్వగ్రామం నుండి మాల్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు కింద పడిపోగా తలకి తీవ్రమైన గాయమైంది దీంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. వృత్తిరీత్యా ఎలక్ట్రిషన్ గా పనిచేసేవాడు, ఆయనకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పదేళ్ల తర్వాత పండగ ప్రజాపాలన గ్రామ సభలు :పార్టీ నేత చెన్నయ్య



వార్డు సభలలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్య

షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 23 : పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు ఇస్తుండడంతో ప్రజలు పెద్ద ఎత్తున వార్డు సభలకు తరలివస్తున్నారని, ఈనెల 26 నుంచి నాలగు పథకాలను ప్రవేశపెట్టేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైందని షాద్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య అన్నారు. పట్టణంలోని ఆయా వార్డులలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న ఆధ్వర్యంలో జరుగుతున్న వార్డు సభలకు కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య పాల్గొన్నారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట పట్టణ వార్డుల్లో సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారని వివరించారు. ఈ సభలను పరిశీలించేందుకు కలెక్టర్ స్థాయి అధికారులు సైతం హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని 6, 7, 16, 21, 22వ వార్డులో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, షాద్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కౌన్సిలర్లు అగ్గనూరు విశాల, లతశ్రీ శ్రీశైలంగౌడ్, ఈశ్వర్ రాజు, కోఆప్షన్ సబ్బుడు కిశోర్, నేతలు చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూరు బస్వం, రఘు నాయక్, ఇబ్రహీం, విజయ్ కుమార్ రెడ్డి, కొప్పునూరి ప్రవీణ్, వన్నాడ వెంకటేష్ గౌడ్, అగ్గనూరు నందు, కృష్ణారెడ్డి, సూర్యప్రకాష్, కిరణ్, జగదీష్, రవితేజ, పాల్గొన్నారు.

రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ: ఎమ్మెల్యే అర్ఆర్

దోమ.జనవరి 23 ప్రభాతవార్త.:ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికిఅందుతాయని పర్గి ఎమ్మెల్యే తమన్నగారి రాంమోహన్‌రెడ్డి అన్నారు.గురువారం నాడు మండల పరిదిలోని కిష్టాపూర్ గ్రామంలో 3.13 కోట్లు వ్యయంతో 33.11 కేవీ సబ్‌స్టేషన్‌నిర్మాణానికిస్థానికనాయకులతోకలిసిడిసిసిఅధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డిశ ంకుస్థాపన చేసారు.అనంతరం దోమ మండల కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే టి.ంరామ్మోహ న్‌రెడ్డి ముఖ్యఅతిథిగాపాల్గొన్నాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ, రేషన్‌కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు.రాష్ట్రంలో 40లక్షల మందికి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్‌కార్డులు కట్ చేశారని,మన ప్రజా ప్రభుత్వంలో వాళ్లుచేసిన తప్పులు,అప్పులను సరిచేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్‌కార్డు ఇవ్వబోతున్నామన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి12000 చొప్పున ఇవ్వబోతుందన్నారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని త్వరలోనే కొత్త పెన్షన్లు దరఖాస్తులు చేసుకుంటే అర్హులైన వారికి ప్రభుత్వం పెన్షన్‌లతో పాటు ఇందిరమ్మఇండ్లు,రైతుభరోసా,అన్ని సంక్షేమ పథకాలు అందుతాయనిఅన్నారు.పర్గి నియోజక వర్గం రైతులకు 300 కోట్లు రైతురుణమాఫీ జరిగిందని,దోమ మండలానికి 66 కోట్ల 45 లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ జరిగిందని,ఇంకా1.83 కోట్ల రూపాయలు రుణమాఫీ జరగవలసి ఉందని త్వరలో మాఫీ జరగనున్నట్లు తెలిపారు .జనవరి 26నుండిరుణమాఫీకానిరైతులకు,కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మఇండ్లు అందించడం జరుగుతుందని అన్నారు.పర్గి నియోజక వర్గం ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా07948058577 నా పోన్ నంబర్ (ఉచితకాల్) కు ఉదయం 10 గంటలనుండి,సాయంత్రం 5గంటల వరకు పోన్ చేస్తె సమస్యలను పరిష్కరించడము జరుగుతుందని తెలిపారు.అనంతరందోమ ఎంపిడివో కార్యాలయ ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణానికి ఎమ్మెల్యే టిఆర్ఆర్ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ హనుమంతరావు,మాజీ ఎంపిపి పట్లోళ్ల అనసూయ,హౌజింగ్ డియి ముకరం,దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ యాదవరెడ్డి,ఎంపిడిఓమహేష్ బాబు,ఎంఅర్ఓపురుషోత్తం,ఎఓ ప్రభాకర్‌రావు,డిప్యూటి తహసిల్‌దార్ నర్సిములు,పిఏసిఎస్ డెరెక్టర్ జాకటి వెంకటయ్య, బంగ్లయాదయ్యగౌడ్, గుండాల్‌ప్రభాకర్‌రెడ్డి,దోమ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు వివద గ్రామాలకాంగ్రెస్‌పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రంధాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శికి సన్మానం

గ్రంధాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనును సన్మానిస్తున్న మిత్ర బృందం

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 23) : షాద్‌నగర్ గ్రేడ్-1 శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం శ్రీనివాస్ (క్యూసెట్ శ్రీను)ను ఆయన మిత్ర బృందం గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. తమ మిత్రుడు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఆ పదవికి న్యాయం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్

ఎంపి ఈటల రాజేందర్‌కు వినతి

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

మేడ్చల్, జనవరి 23. ప్రభాతవార్త ఃి మేడ్చల్ మున్సిపాలిటీలోని రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నుండి రాయిలాపూర్ గ్రామం వరకు రోడ్డు, రాయిలాపూర్ గౌడవెల్లి గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు నిర్మాణం కోసం నిధుల మంజూరి చేయాలని కోరుతూ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు గిర్మాపూర్ కౌన్సిలర్ లావణ్య హనుమంత్ రెడ్డి, బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. గురువారం ఆయన నివాసానికి తరలివెళ్లి ఎంపీని కలిశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజ హరినాథ్, మున్సిపల్ మాజీ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ వంగేటి రవీందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాఘవ రెడ్డి, నాయకులు బండి విష్ణు గౌడ్, బిజెపి వంశీ రెడ్డి పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మేడ్చల్, జనవరి 23. ప్రభాతవార్త ఃి
అనుమానస్పద స్థితిలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామంలోని రాజ్ కమల్ ప్యాలెస్ పక్కన గల బేబీ హోమ్స్ వెంచర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి మృతుని వివరాలు తెలియకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహంగా నిర్ధారించి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కాగా వ్యక్తి ఎలా మృతి చెందాడనే విషయం తెలియలేదు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు కరెంట్ బంద్

మేడ్చల్, జనవరి 23. ప్రభాతవార్త ఃి మేడ్చల్ పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు చేపట్టనున్న సందర్భంగా నేడు పట్టణంలోని పలు ప్రాంతాల్లో కరంట్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ మేడ్చల్ టౌన్ ఏఈ రాంబాబు ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. నేడు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మేడ్చల్‌లోని బాలాజీ నగర్, కంట్రీ క్లబ్, జ్యోతి నగర్, 4 ఎన్‌జీవోస్ కాలనీ, కేఎల్‌ఆర్ వెంచర్ ఫేజ్ 1, 2, 3, సూర్య నగర్ కాలనీ, కింది బస్తీ. మార్కుట్ ఏరియా, జాతీయ రహదారి ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నదని తెలిపాడు. ఈ అంతారాయానికి వినియోగదారులు సహకరించాలని కోరాడు.

అర్హులందరికీ పథకాలు అందజేయాలి

బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్ గౌడ్

మాడ్గుల, జనవరి 23, ప్రభాత వార్త : జిల్లాలోని ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లాలోని మాడ్గుల మండలం లోని ఆర్కపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాళ్ళ అంశాలపై అధికారులకు వినరపత్రం అందజేశారు.

ఆర్కపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభ లో ఆయన మాట్లాడుతూఅర్హులైన పేద ప్రజలకు ఇండ్లు రేషన్ కార్డులు అందించాలని బహిరంగంగా లబ్ధిదారుల జాబితాను గ్రామపంచాయతీలో ఉంచి ప్రజలకు తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. లబ్ధిదారులు ఏ వర్గానికి సంబంధించన వ్యక్తులైన సరే అది పేదవాడై ఉంటే ఇండ్లు గాని రేషన్ కార్డులు గాని రైతు భరోసా,గ్రామపంచాయతీ లోని లబ్ధిదారులను ఎంపిక చేసి వారి కందియాలని అధికారులని కోరడం జరిగిందన్నారు. 6 గ్యారంటీలు గ్రామాలలో అమలు కావడం లేదని అధికారులకుకు వినతి పత్రం అందజేసినట్టు ఆయన తెలిపారు. తాము ఇచ్చిన వినతి పత్రాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వారిని కోరినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆదిమల్లగిరి సైదులు రామకృష్ణ మాతోపాటు బిఆర్ఎస్ నాయకులు శివలింగం శంకర్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

నేడు ఆర్టీసీ ర్యాలీ

షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 23 : జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో నేడు ర్యాలీ నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ ఉష తెలిపారు. ఈ ర్యాలీకి షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి, పట్టణ సీఐ విజయ్‌కుమార్, మండల తహసీల్దార్ పార్థసారథి, తదితర శాఖల అనుమతి పొందారు. అదే విధంగా ఈ ర్యాలీకి రావాల్సిందిగా ఆయా శాఖల అధికారులను ఆహ్వానించారు. నేటి ఉదయం 9 గంటలకు ఆర్టీసీ కార్మికులతో పాటు విద్యార్థులతో పట్టణ కూడలి నుండి ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు, అదేవిధంగా పట్టణంలోని తదితర వీధుల వెంట ర్యాలీ ప్రదర్శన ఉంటుందని డిపో మేనేజర్ ఉష తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని, అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరు కావాలని ఆమె

ఇద్దరు బాలకార్మికులకు పని నుంచి విముక్తి

-షాపుల యాజమానులపై కేసు నమోదు

ఘట్‌కేసర్, జనవరి 23, ప్రభాతవార్త:
ఇద్దరు బాలకార్మికులను పని నుంచి విముక్తి కల్పించి దుకాణాల యాజమానులపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్‌లలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అవుషాపూర్‌లోని మహాలక్ష్మి కిరాణ దుకాణంలో పనిచేస్తున్న రాజస్థాన్ రాష్ట్రంకు చెందిన రుద్రాంత్ (14)ను రెస్క్యూ చేసి షాప్ యాజమాని పప్పు రామ్‌కుమావత్‌పై కేసు నమోదు చేశారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లోని మార్బుల్ దుకాణంలో పనిచేస్తున్న గొల్ల శివ (15)ను రెస్క్యూ చేసి అతనితో పనిచేయిస్తున్న కుమ్మరి శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మైనర్లను పనిలో పెట్టుకుంటే యాజమానులపై కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

గుర్తుతెలియని వృద్ధ యాచకుడు మృతి

ఘట్‌కేసర్, జనవరి 23, ప్రభాతవార్త: అనారోగ్యంతో ఓ గుర్తుతెలియని వృద్ధ యాచకుడు మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ ఆవరణలో ఓ వృద్ధుడు అపస్మారకస్థితి పడుకొని ఉన్నాడని ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం రావడంతో వారు చేరుకొని పరిశీలించి అంబులెన్సులో సామాజిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించి మెరుగై చికిత్స కోసం గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వృద్ధుడు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు బూడిద రంగు చొక్కా, కాఫీ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని, గత కొన్నిరోజులుగా పరిసరాల్లో బిక్షాటన చేస్తూ బస్‌టెర్మినల్‌లో ఉంటున్నాడని స్థానికుల ద్వారా తెలిసిందని పేర్కొన్నారు. మృతుడు ఆహారం లేకుండా అనారోగ్యంతో చనిపోయి ఉండవచ్చని పోలీసులు తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, జనవరి 23, ప్రభాతవార్త: ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో గురువారం పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసాను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామసభలలో దరఖాస్తుచేసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీలు తీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తామని, కల్వ కుర్తి ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం మన అందరి ఆదృష్టమని, ఎక్కడ లేని విధంగా ప్రజల సౌకర్యం కోసం, కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బీటీ రోడ్ల ఏర్పాటుకు నిధులును మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంద్వారానే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, అమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో సుజాత, ఇన్స్పెక్టర్ శివప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్, శేఖర్ గౌడ్, నరేష్ నాయక్, హిరసింగ్, జోహార్ లాల్, అదికారులు, నాయకులు, పాల్గొన్నారు .

ప్రోటోకాల్ పాటించని అధికారులు !

..ఎవరంతకు వారే వేదికపై కూర్చున్న నాయకులు
రసాభాసగా మారిన గ్రామసభలు

మంబాపూర్‌లో రసాభాసగా మారిన గ్రామసభ

పెద్దేముల్, జనవరి 23, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాలలో అధికారులు ప్రోటోకాల్ పాటించడంలేదు. ఎవరంతకు వారే నాయకులు వేదికపై కూర్చుని ప్రసంగాలు చేయడంతో గ్రామసభలు రసాభాసగా మారాయి. ప్రజాపాలనలో భాగంగా గురువారం పెద్దేముల్ మండలంలోని మారెపల్లి, రేగొండి, రుద్రారం, హన్మాపూర్, పాషపూర్, మంబాపూర్, బండపల్లి, ఎర్రగడ్డతాండా, మదనంతాపూర్, కొండాపూర్, ఇందూరు,సిద్దన్నమడుగుతాండా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. మంబాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి సంజీవ్ రేషన్‌కార్డుల జాబితా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా లబ్దిదారుల జాబితా చదివి వినిపిస్తుండగా తమ పేర్లు ఇంకా పిలవడంలేదని ఒక్కసారిగా గ్రామస్థులు ఆందోళన దిగారు. దీంతో వేదికపై కూర్చున్న నాయకులు వారికి నచ్చచెపుతు ప్రసంగాలు చేయడంతో రగడ ప్రారంభమైంది. ప్రోటోకాల్ పాటించకుండా స్టేజిపై నాయకులు ఎందుకు కూర్చున్నారని గ్రామస్థులు ఆందోళనకు దిగారు.

దీంతో మాటమాట పెరిగి ఒక్కసారిగా వేదిక వద్దకు దూసుకెళ్ళడంతో తోపులాట జరిగింది. గ్రామసభ రసాభాసగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకొనివారిని సముదాయించారు. సమావేశం గందరగోళంగా మారడంతో కొందరు అక్కడ నుంచి వెళ్ళిపోయారు. అధికారులు గ్రామస్థులకు, నాయకులకు ఎవరికి ఏమి చెప్పాలో అర్థంకాక మౌనంగా ఉండిపోయారు.

క్యాన్సర్ పరీక్షా కేంద్రంలో రోగ నిర్ధారణ కేంద్రం

ఘట్‌కేసర్‌లో క్యాన్సర్ పరీక్ష కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్, జనవరి 23, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్‌లో గురువారం క్యాన్సర్ పరీక్షా కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ ప్రారంభించారు. బాబా ఆసుపత్రి ఆధ్వర్యంలో డిడిహెచ్ రినోవా క్యాన్సర్ సెంటర్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆమె రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహకులు చైర్‌పర్సన్‌ను శాలువాతో సన్మానించారు. పేద ప్రజలకు ప్రతి గురువారం ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు చేసి మందులు రాస్తారని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రాకేష్ శంకర్‌గౌడ్, డాక్టర్ బేగ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ఉపాధ్యక్షులు కె.నాగరాజు ముదిరాజ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న ఐజి, ఎస్పి

హకీంపేట్ గ్రామసభలో మాట్లాడుతున్న మల్టీజోన్ ఐజి-2 సత్యనారాయణ.

దుద్యాల్,జనవరి 23, ప్రభాతవార్త:
మండలంలోని హకీంపేట్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మల్టీజోన్ ఐజి-2 సత్యనారాయణ, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఐజి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయ ఎన్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అన్నారు.
మండలంలోని చిల్మూల్ మైలారం గ్రామసభలో తహసిల్దార్ కిషన్ నాయక్ పాల్గొని, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతదితరపథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ పథకాలకు అర్హులైన వారిని గుర్తించేందుకు వీలుగా గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజాపాలన గ్రామసభలలో హకీంపేట్, కుదురుమళ్ళ, నాజ్ ఖాన్ పల్లి, సత్తర్ కుంట తండా, ఆలేడు, చిల్మూల్ మైల్వార్ గ్రామసభలలో రైతు భరోసా కు 117, కొత్త రేషన్ కార్డులకు 28, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేర్పులకు 498, ఇందిరమ్మ ఇళ్ళకు 118 దరఖాస్తులు వచ్చి నట్లు తెలిపారు. ఈ కార్య క్రమాలలో తహసిల్దార్ లతో పాటు పరిగి డీఎస్పీ శ్రీనివాస్, సిఐ శ్రీధర్ రెడ్డి, కోస్గి ఎంపీడీవో శ్రీధర్, గ్రామ ప్రత్యేక అధికారి తిరుపతయ్య, ఎస్సై భరత్ రెడ్డి, ట్రైనీ ఎస్సైలు రాహుల్, కృష్ణ, ఏఈఓ మానికేశ్వరి, పంచాయతీ సెక్రటరీ రాజు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, వీరభద్రప్ప, కావలి అంజిలయ్య, ఎర్ర వెంకటయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జర్మన్ వర్సిటీ ప్రతినిధులకు కెపిఆర్ఐటి ఆహ్వానం

ఘట్‌కేసర్, జనవరి 23, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కేపీఆర్ఐటీ అధికారులు జర్మన్ వర్సిటీ ప్రతినిధి బృందాన్ని ఆహ్వానించారు. తెలంగాణ స్టేట్ హెడ్ శ్రీకాంత్ కొల్లా, ప్రోగ్రామ్ హెడ్ ఉద్దయ్‌కాంత్‌లు బృందంలో సభ్యులుగా ఉండగా కేపీఆర్ఐటీ చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, వైఎస్‌చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, డైరక్టర్ బి.సుధీర్‌ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్ర ఏక్లార్కర్, కేపీఆర్ఐటిసిఓఈ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డిలు జర్మన్ వర్సిటీ బృందానికి ఆహ్వానించారు. జర్మన్ ప్రతినిధి బృందంతో జరిగిన చర్చల్లో సంస్థ విద్యార్థులు, అధ్యాపకులకు వినూత్న అవకాశాలు అందించేందుకు అంతర్జాతీయ భాగస్వామ్యాలను ప్రోత్సహించడంలో కేపీఆర్ఐటీ నిబద్ధతను ప్రతిబింబించింది. ఈసహకారంతో కేపీఆర్ఐటీ తన విద్యా కార్యక్రమాలకు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సమకాలీకరించడం ద్వారా విద్యార్థులు అనుభవం పొందేందుకు ఆధునిక విద్యావనరులను అందుకునేందుకు మార్గాన్ని సుగమ ం చేశారు.

జర్మన్ వర్సిటీ బృందాన్ని ఆహ్వానించిన డైరక్టర్‌తో చైర్మన్ ప్రతాపరెడ్డి

గ్లోబల్ ప్రాముఖ్యత కల్గిన విద్యావాతావరణాన్ని సృష్టించడంలో కేపీఆర్ఐటీ కట్టుబాటును స్పష్టం చేసిందని డైరక్టర్ తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి

కీసర,జనవరి23,ప్రభాతవార్తఃిఅర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నాగారం మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ బిజ్జు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.గురువారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో వార్డు సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.గతంలో ధరఖాస్తు చేసుకోని వారు కంగారు పడవద్దని ఇప్పుడు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు.అంతే కాకుండా గ్రామ,వార్డు సభలలో నోటీసు బోర్డులలో ఉంచిన జాబితాలను ఒకసారి చూసుకుని ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు,గ్రామపెద్దలు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్‌ని సద్వినియోగం చేసుకోవాలి

కీసర,జనవరి23,ప్రభాతవార్తఃి

నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్‌ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.
గురువారం గోదుమకుంట గ్రామానికి చెందిన సామల అంజిరెడ్డికి 10 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 23, ప్రభాతవార్త: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం తాండూరులోని నేతాజీ విగ్రహం దగ్గర నేతాజీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు, ప్రజలు తేతాజీకి నివాళులర్పించి ఆయన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. క్లబ్ వ్యవస్థాపక సభ్యులు సాంభూరి సోమశేఖర్, జీటం సిద్దులు మాట్లాడుతూ, నేతాజీ స్వతంత్ర పోరాట స్ఫూర్తితో భారతప్రజలందరినీ ఏకం చేసి (బిటీష్ వారికి వ్యతిరేకంగా నడిపిన స్ఫూర్తిని తీసుకుని తాండూరు నేతాజీ యాత్ క్లబ్ ను స్థాపించామని అన్నారు. సాంభూరి సోమశేఖర్ మాట్లాడుతూ, నేతాజీ కలలుగన్న భారతదేశం ఇది కాదని. ఇంకా ఎన్నో అసమానతలు, వివక్షలు, మతం పేరుతో జాతి పేరుతో మనల్ని విడదీసే పాతకుల రాజ్యంలో మనం బ్రతుకుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ క్లబ్ సభ్యులు కోడింసిద్దు, ఘనోపూర్ శంకర్, కోట. రాజ శేఖర్, కుమార్, రాజశేఖర్, సందీప్, గౌరీశంకర్, సతీష్, పాల్గొన్నారు.

సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలి

జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్సచంద్రయ్య

సిపిఎం మహాసభల కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకుల

కొడంగల్,జనవరి 23ప్రభాతవార్త:
సంగారెడ్డి పట్టణంలో ఈనెల 25నుంచి 28 వరకు జరిగే సిపిఎం తెలంగాణా రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య పిలుపునిచ్చారు. గురువారం కొడంగల్ పట్టణంలో సిపిఎం కొడంగల్ ఏరియా కమిటీ అద్వర్యంలో మహాసభల కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాల..పోరాటాల సారధి,కష్టజీవుల గొంతుక సిపిఎం రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న అక్కడ ఆ ప్రజల పక్షాన నికరంగా పోరుకెరటం ,ప్రజల క్స్ోం పాటుపడే సిపిఎం రాష్ట్ర మహాసభ సందర్భంగా మొదటి రోజు జనవరి 25న నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార ్యక్రమంలో సిపిఎం నాయకులు రాజు,మల్లయ్య,అనంతయ్య పాల్గొన్నారు.

ధారూర్ మండల వ్యాప్తంగా 4592 దరఖాస్తులు

తండా గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీవో షఫీ ఉల్లా ఖాన్

ధారూరు,జనవరి 23, ప్రభాతవార్త:
ధారూర్ మండల వ్యాప్తంగా మూడు రోజులు నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో 4,592 దరఖాస్తులు వచ్చినట్లు మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్ తెలిపారు. 32 గ్రామపంచాయతీలలో నిర్వహించిన గ్రామసభలో రైతు భరోసా 85, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 691, ఇందిరమ్మ ఇల్లు 799, కొత్త రేషన్ కార్డులు 1996, రేషన్ కార్డ్ ఆడిన్ 1021 దరఖాస్తు వచ్చాయన్నారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులు అందజేయాలని, ఇది నిరంతర ప్రక్రియలు తెలిపారు.

అక్రమ కట్టడాలను కూల్చేసిన మున్సిపల్ అధికారులు

ఆర్అండ్‌బి రోడ్డును దర్జాగా కబ్జా చేసిన కథనంపై స్పందన
ప్రభుత్వ స్థలంలో నిర్మాణాల తొలగింపు

ఆర్‌అండ్‌బీ స్థలంలో చేపట్టిన ఆక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న దృశ్యం

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 23) : షాద్‌నగర్ పట్టణంలోని హైదరాబాద్ పాత జాతీయ రహదారి పక్కన గల భారత్ పెట్రోలియం బంక్ (పూసారాం బంక్) ముందు ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డుకు సంబంధించిన కబ్జా తతంగంపై అధికారులు వెంటనే స్పందించారు. పెట్రోల్ బంక్ ముందు రోడ్డుకు ఆనుకొని నిర్మించిన నిర్మాణాలను కూల్చివేసినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకన్న తెలిపారు. బంకు నిర్వాహకులు గోడలు నిర్మించి టైల్స్ వేస్తున్నట్లు స్థానికులు గమనించి, బంక్ నిర్వాహకులను ఇదేమని ప్రశ్నిస్తే మీ జాగీరు ఏమైనా పోతుందా అంటూ నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని స్థానికులు వాపోయారు. ఆర్‌అండ్‌బీ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి బంకు కోసం సౌకర్యవంతంగా చేసుకోవడం ఎంత వరకు సమంజసమని బంకు యజమానులను స్థానికులు నిలదీశారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్, ఆర్‌అండ్‌బీ అధికారులు వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు ప్రకటించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RANGA REDDY DISTRICT, TELANGANA STATE
FILE NO.ABR.NO RA418/2023
Between: -
M/s. Neeladri Chit Fund Private Limited Vikarabad Branch ...Disputant
AND
Mr. Chugurlapally Srikanth &Others ...Opponents
To,
01. Mr. Chugurlapally Srikanth S/o: C. Anjaiah, Age: 41 Occu: Business, R/o: H.No: 4-11-3/3, Ramaiah Guda, Vikarabad, Vikarabad, Telangana, 501101.
02. Mrs. Khanapuram Yadamma D/o: Sri. K. Rajamallaiah Goud, Age: 43 Occu: Govt Emp R/o: H.No.4-11-3/3, Ramaiah Guda, Vikarabad, Vikarabad, Telangana, 501101 Off. Addr: O/o.Primary School, Desg:SGT, EMP ID:1468286, Antharam Village, Chevella Mandal, Vikarabad-509217, Telangana, 509217
03. Mr. Kondeti Anil Kumar S/o: K. Laxmaiah, Age: 41 Occu: Govt Emp R/o: H.No.4-11-243 , Ambedkar Nagar , Ramaiah Guda, Vikarabad, Vikarabad, Telangana, 501101 Off.Addr: O/o.Sub-Inspector Of Police, Desig:Police Constable-3610, ENP Code:1415656, EMP ID No.2006 048378, PS Balanagar, Beside HAL, Opp:Vimala Theatre, Medchal Malkajigiri, Telangana, 500042
04. Mr. Beram Naveen Kumar S/o: B. Narsimulu , Age: 41 Occu: Govt Emp R/o: H.No.4-11-31, Ramaiah Guda, Vikarabad, Vikarabad, Telangana, 501101 Off. Addr: O/o.Mandal Parishad Development Office, Desig:Engineer - EGS(EC), Emp ID:CRD/EC/00893, MPPO Office, Vikarabad, Vikarabad, Telangana, 501101 ...Opponents
Please take notice that the above dispute is filed against you for Recovery of Rs.1,40,803/- and the same is posted to Dated: 04-02-2025 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator at District Registrar Office, II- Floor, Sony Complex, Prashanth Nagar, Kukatpally, Ranga Reddy District, Telangana State at 11.30 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided ex-party in accordance with law.
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
B. JANAKIRAMULU @ JK
Advocate
Counsel for Disputant

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RANGA REDDY DISTRICT, TELANGANA STATE
FILE NO.ABR.NO 365/2024
Between: -
M/s. Neeladri Chit Fund Private Limited Vikarabad Branch ...Disputant
AND
Sri. Pentaiah Adurinti & Others ...Opponents
TO,
01. Sri. Pentaiah Adurinti, S/o. Sri. A. Mogul

గ్రామసభలో దరఖాస్తుల పరిశీలన

పుర్సంపల్లి గ్రామంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

చౌడాపూర్, జనవరి 23, ప్రభాతవార్త:

చౌడాపూర్ మండల పరిధిలోని పుర్సంపల్లి గ్రామంలో గురువారం రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలనపై గ్రామప్రజలతో కలిసి అధికారులు సమావేశాన్ని నిర్వహించారు. కొత్త రేషన్‌కార్డుల కొరకు దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి, అర్హులను ఎంపికచేసి, నివేదిక అందిస్తామని ఎంపిఓ బద్రునాయక్ తెలిపారు. రైతుభరోసా పథకానికి ఎవరైనా అనర్హులు ఉన్నారనే దానిపై కూడా సమావేశంలో చర్చించారు. డిప్యూటీ తహసీల్దార్ వెంకటాచారి, ఏఈఓ మణికంఠ, స్పెషల్ ఆఫీసర్ మధు, టిపిఓ శివకుమార్, జూనియర్ అసిస్టెంట్ మణికంఠ, మురళీకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ, రమాదేవి, ఎ.శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు, శ్రీను, వెంకటయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

భావి భారతపౌరులుగా తీర్చిదిద్దుతాం

నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డైరెక్టర్, ప్రిన్సిపల్

తాండూర్ టౌన్ జనవరి 23, ప్రభాతవార్త:

విద్యార్థినీ,విద్యార్థుల ను భావి భారతపౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బోధన చేస్తున్నామని నేతాజీ గురుదేవ్ గురుకుల పాఠశాల డైరెక్టర్ మణిమాల, ప్రిన్సిపల్ శివలీల అన్నారు. గురువారం నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా తాండూర్ పట్టణంలోని నేతాజీ గురుకుల పాఠశాలలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ మణిమాల, ప్రిన్సిపల్ శివలీల మాట్లాడుతూ.... నేతాజీ ఆశయ సాధనలో భాగంగా 2016లో నేతాజీ పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాఠశాలలో సంస్కృతితోపాటు దేశభక్తిని పెంపొందిస్తున్నామన్నారు. విద్యార్థులకు దేశభక్తి పెంపొందించడంలో భగవద్గీతలో ఉన్న శ్లోకాలను వాటి అర్థాలను నిత్యంబోధిస్తూ వాటి సారాంశాన్ని వివరిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతుభరోసాకు దరఖాస్తులు అందించాలి

-మండల వ్యవసాయాధికారిణి పరిమళ

చౌడాపూర్, జనవరి 23, ప్రభాతవార్త :

చౌడపూర్ మండలపరిధిలోని గ్రామాలలో, కొత్తగా పట్టా పాస్‌పుస్తకము పొందిన రైతులు రైతుభరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని, దరఖాస్తులు చేయనివారు వారి దరఖాస్తు పత్రాలను గ్రామ పరిధిలోని ఏఈఓలకు అందించాలని మండలవ్యవసాయాధికారిణి పరిమళ ప్రకటనలో తెలిపారు. రైతులు వారి పట్టా పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ జమ ఖాతా పాస్ పుస్తకం నకలుపత్రాలను దరఖాస్తు పత్రంతో కలిపి ఏఈఓలకు అందించాలని తెలిపారు. ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న రైతులు, తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని పరిమళ తెలిపారు.

అర్హులకు సంక్షేమపథకాలు అందించడమే లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న నందారం ప్రశాంత్

-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్

కొడంగల్,జనవరి 23ప్రభాతవార్త

అర్హులందరికి సంక్షేమపథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడారు. ప్రజాపాలనలో భాగంగా గ్రామాల్లో కొనసాగుతున్న గ్రామసభలో పేర్లురాని లబ్దిదారులు ఎవ్వరు అధైర్యపడవద్దని తెలిపారు. నిజమైన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను నిజమైన అర్హులకు మాత్రమే అందించేందుకు గ్రామాల్లో గ్రామసభలుపెట్టి పేర్లు ప్రకటించడం జరిగింద న్నారు. గతంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌పార్టీ రేషన్‌కార్డులు అందించిందన్నారు. మళ్ళీ ఇన్నిరోజులకు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని ప్రజలకు రేషన్‌కార్డులతోపాటు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇళ్లు అందించడం జరుగుతుందన్నారు. జాబితాలో పేర్లురాని వారు మండల కార్యాలయాలకు వెళ్ళి తమపేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఏపిఓ రాములుతో పాటు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌ల సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎన్నిక



గీతాలక్ష్మీ పట్నాయక్‌ను సన్మానిస్తున్న అధ్యాపక బృందం

వికారాబాద్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ల సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శిగా డాక్టర్ పి.వి.గీతాలక్ష్మీపట్నాయక్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీకళాశాల వైస్‌ప్రిన్సిపాల్ రాధిక, అధ్యాపకులు చిన్నసోమన్న, డాక్టర్ రవీందర్, మల్లయ్య, డాక్టర్ కరీముల్లా, సుజాత, శ్వేత, ప్రభు, కిషన్‌రావు, కృష్ణయ్య, మహేశ్వరి, హేమలత, నాన్‌టీచింగ్ స్టాఫ్ శివకుమార్, యాదయ్య, సాయికుమార్, శంకరయ్య, విద్యార్థినీవిద్యార్థులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నికైన గీతాలక్ష్మీపట్నాయక్‌ని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషిచేస్తానని అన్నారు. ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మిఠాయిపల్లిలో గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, జనవరి23, ప్రభాతవార్త: పేదల సంక్షేమం కోసం రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందుతాయని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. దశాబ్దాల వ్యవస్థను అడ్డుకునేందుకే ప్రభుత్వం పట్టణ, గ్రామాలలో సభలు నిర్వహించి అర్హులను గుర్తిస్తుందని ఆయన వివరించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని మిఠాయిపల్లి గ్రామంలో మున్సిపాలిటీ కమీషనర్ వసంత అధ్యక్షతన గురువారం జరిగిన గ్రామసభకు చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్‌చైర్మన్ భీమనవల్లి దుర్గయ్య, స్థానిక కౌన్సిలర్ సుజాతరాములుతో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో అమలు కానీ సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తుందని కొనియాడారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పన, గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల వరకు ఉచిత కరంటు, సబ్సిడీ సిలిండర్ వంటి పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలు అందలేదని ఎవ్వరూ అంధోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతిఒక్కరికి పథకాలు అందిస్తామని కసిరెడ్డి తెలిపారు. అలాగే రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనను పెంపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్‌లో అహోర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమళ్ల జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, ఎంగలి ప్రసాద్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీశైలం, కాలె మల్లయ్య, ఎండీ ఫరీద్, ఖాదర్‌ఖాద్రి, పులికంటి మైసయ్య తదితరులు ఉన్నారు.

విగ్రహప్రతిష్ఠాపనకు బిజెపి నేతకు ఆహ్వానం

బిజెపి నేత ఆచారికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న గౌడసంఘం ప్రతినిధులు

ఆమనగల్లు, జనవరి23, ప్రభాతవార్త:

ఆమనగల్లుపట్టణ సమీపంలోని శ్రీకాటమయ్యగుట్టపై శ్రీశ్రీశ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయంలో జనవరి30,31 తేదీలలో జరిగే శ్రీపబ్బతి ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొనాలని ఆమనగల్లు గౌడ సంఘం ప్రతినిధులు బిజెపి రాష్ట్రనాయకులు, జాతీయ ఓబిసి కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారిని ఆహ్వానించారు. గౌడసంఘం తాలూకా అధ్యక్షుడు, ఆలయ చైర్మన్ చుక్క అల్లాజీగౌడ్, ఆమనగల్లు మండల గౌడసంక్షేమ సంఘం అధ్యక్షుడు చుక్క నిరంజన్‌గౌడ్, స్థానిక గౌడసంక్షేమసంఘం ప్రతినిధులతో కలిసి గురువారం ఆమనగల్లుపట్టణంలో తల్లోజు ఆచారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆహ్వానపత్రికను అందజేశారు. ఈసందర్భంగా విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమ వివరాలను తెలిపినట్లు వెల్లడించినట్లు అల్లాజీ గౌడ్, నిరంజన్‌గౌడ్ తెలిపారు. శ్రీపబ్బతి ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠాపనతోపాటు నవగ్రహాలు, బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేపడుతున్నట్లు వారు వివరించారు. కంఠమహేశ్వర దేవాలయ కమిటీ ప్రధానకార్యదర్శి గంగా రవీందర్‌గౌడ్, ఆర్థికకార్యదర్శి గజ్జె పెద్ద బాలకృష్ణగౌడ్, ఆమనగల్లు మండల గౌడసంక్షేమసంఘం అధ్యక్షులు చుక్క నిరంజన్‌గౌడ్, ఆమనగల్లు మున్సిపాలిటీ గౌడసంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి గోదా సతీష్‌గౌడ్, మున్సిపాలిటీ కోఆప్షన్‌మెంబర్ గజ్జె యాదమ్మ, వెంకటయ్యగౌడ్, నారాయణగౌడ్, దూసకంటి యాదయ్య, పల్లె శ్రీధర్‌గౌడ్, కుమార్‌గౌడ్‌తోపాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు కండె హరిప్రసాద్, కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, దుడ్డు కృష్ణయాదవ్, రాంరెడ్డి పాల్గొన్నారు.

ఆర్ఓబి పనులు వేగవంతం చేయాలి



ఆర్ఓబి పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

ఘట్‌కేసర్, జనవరి 23, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన పనుల్లో నాణ్యత పాటించి త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో జరుగుతున్న రైల్వేవంతెన నిర్మాణ పనులను గురువారం ఆమె ఆర్‌అండ్‌బి ఏఈ రంజిత్‌తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నమునా ప్రకారం వంతెన రాంప్‌ను నిర్మించి త్వరగా సర్వీస్ రోడ్డు పూర్తి చేసేలా చొరవ చూపాలని ఆమె సూచించారు. వంతెన పనులు పూర్తి చేస్తే ఆర్టీసీ బస్సుల రాకపోకలను పునరుద్దరించవచ్చని ఆమె పేర్కొన్నారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు రఫియుద్దిన్ పాల్గొన్నారు.

దూరవిద్యలో ఓపెన్ ఎస్ఎస్సి, ఇంటర్‌కు అవకాశం

-ఓపెన్‌స్కూల్ కోఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి

షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 23:

తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ సొసైటీ సార్వత్రిక, దూరవిద్య విధానంలో 10వతరగతి, ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించేందుకు ఆసక్తి గలవారు ఈనెల 27నుండి 29వతేదీవరకు పట్టణంలోని ఎయిడెడ్ జియాన్ హైస్కూల్‌లో ప్రవేశాలు పొందవచ్చని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ జి.సుధాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ కారణాలతో చదువును మధ్యలో ఆపేసినవారికి ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. 10వతరగతిలో చేరేందుకు 14సంవత్సరాల వయసు నిండినవారై ఉండి, జనన ధృవీకరణ పత్రము లేదా టిసిద్వారా అడ్మిషన్లు పొందవచ్చని, అదేవిధంగా ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్ పొందేందుకు పదవతరగతి ఉత్తీర్ణులైన వారితోపాటు ఇంటర్‌లో ఫెయిల్ అయిన వారుకూడా అర్హులని, ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తిచేసుకునే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. సెలవురోజులలో మాత్రమే తరగతుల నిర్వహణ ఉంటుందని, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇంటర్‌లో ఫెయిల్ అయినప్పటికి మీరు పాసైన రెండు సబ్జెక్టులను బదలాయించుకొని మూడు సబ్జెక్టులకు పరీక్షలు రాసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. మహిళలు, వ్యాపారస్థులు, సామాజికంగా, ఆర్థికంగా వెనకబడినవర్గాల వారికి ఇది గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులలో అడ్మిషన్లు పొందవచ్చని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. అడ్మిషన్లు పొందాలనుకునేవారు స్థానిక ఎయిడెడ్ జియాన్ స్కూల్‌తోపాటు 9966553924 నెంబరును సంప్రతించవచ్చని తెలిపారు.

ప్రజాపాలన గ్రామసభలతో పేదలకు మేలు

-మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్

గ్రామసభలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్

శామీర్‌పేట, జనవరి 23, ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలు, వార్డుసభలతో పేదలకు మేలు జరుగుతుందని, అర్హులకు సంక్షేమ పథకాలు అందించటానికి సభలు జరుగుతున్నాయని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి, యాదారం, మురహరిపల్లి గ్రామాల్లో, మూడుచింతలపల్లి మండలంలోని కేశ్వాపూర్, పోతారం, నారాయణపూర్ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. దీనిలో సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి విచారణ జరిగింది. కొత్తగా మరికొందరి నుంచి కూడ దరఖాస్తులు సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఈసభల్లో చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో పాల్గొన్న మేడ్చల్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఈసభల ద్వారా నాలుగు పథకాలను అమలుచేస్తుందని కొత్తగా రేషన్‌కార్డులను అందజేస్తుందన్నారు. రైతు భరోసా పెట్టుబడి ఆర్థిక సహాయంను కూడ సాగు చేసుకుంటున్న ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్న రైతులందరికి రైతుభరోసా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఎంపిడిఓ మమతాభాయి, ఎంపిపల్లి మండల తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి, ఎంపిలు వినూత్నరెడ్డి, మంగతాయారు, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు విజయ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి రమేశ్, ఎఇఓ రవియాదవ్, పిఆర్ ఎఇ శైలంపాయి, మండల ఆర్ఐ రాఘవ, ఆయా గ్రామాల కార్యదర్శులు, సంబందిత మండలాల అధికారులు, గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, పలువురు నాయకులు దితరులు పాల్గొన్నారు.

10లక్షలతో అభివృద్ధి పనులు

టి.ఆచారి, పాలకవర్గంతో కలిసి సిసి రోడ్డు వనులను ప్రారంభిస్తున్న చైర్మన్ రాంపాల్‌నాయక్

ఆమనగల్లు, జనవరి 20, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ జనరల్ ఫండ్ రూ.10లక్షలతో మంచినీటి పైప్‌లైన్, అంతర్గత మురుగుకాల్వల నిర్మాణం చేపడుతున్నట్లు చైర్మన్ రాంపాల్‌నాయక్ అన్నారు. మున్సిపాలిటీలని అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు జనరల్ ఫండ్ నిధులు కేటాయించామని, దశలవారీగా వాటిని ప్రారంభిస్తామని చెప్పారు. ఆమనగల్లు పట్టణంలోని 14వార్డులో రూ.10లక్షలతో చేపట్టబోయే మంచినీటి పైప్, అంతర్గత మురుగు కాల్వ నిర్మాణాలకు స్థానిక కౌన్సిలర్ సిహెచ్. చెన్న కేశవులుతో కలిసి జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు, బిజెపి రాష్ట్రనాయకుడు తల్లోజు ఆచారి, వైస్‌చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, మాజీ జడ్పిటిసి కండె హరిప్రసాద్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్ల సమక్షంలో ప్రారంభించారు. మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిచ్చినట్లు చైర్మన్ రాంపాల్ నాయక్ తెలిపారు. మున్సిపాలిటీ నుండి కోట్లాది నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన వివరించారు. పట్టణంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో, పైప్‌లైన్లు, సిసిరోడ్లు, అంతర్గత మురుగుకాల్వలతో పాటు కనీస అవసరాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆచారి ప్రశంసించారు. అంతర్గత రహదారుల అభివృద్ధి, నీటి సమస్య పరిష్కారానికి పైప్‌లైన్ల ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక కౌన్సిలర్ చెట్టిమళ్ల చెన్నకేశవులు తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు కౌన్సిలర్ తెలిపారు. కార్యక్రమంలో కండే హరిప్రసాద్, కౌన్సిలర్‌లు చెక్కాల లక్ష్మణ్, దుడ్డు కృష్ణయాదవ్, విక్రమ్‌రెడ్డి, గోరటి జ్యోతినర్సింహ్మా, బైకనియాదమ్మ శ్రీశైలం యాదవ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కెకె శ్రీను, కుమార్‌గౌడ్, కోఆప్షన్ మెంబర్ శ్రీధర్, బూత్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

విద్యార్థులకు కరచాలనంచేస్తున్న మున్సిపల్‌చైర్మన్ కొకుట్ల చంద్రారెడ్డి

కీసర, జనవరి23, ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కొకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఆటలపోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్‌చైర్మన్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాములుపాల్గొని విద్యార్థులకు వివిధ క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేతాజీకి నివాళులు

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి నివాళులు అర్పించిన నాయకులు

శామీర్‌పేట, జనవరి 23, ప్రభాతవార్త

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా పలువురు నాయకులు, యువకులు నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గురువారం మండల కేంద్రమైన శామీర్‌పేట గ్రామంలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహంవద్ద జయంతివేడుకలను నిర్వహించారు. స్టార్ యువజనసంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించారు. కార్యక్రమంలో శామీర్‌పేట గ్రామ మాజీసర్పంచు బి.కిషోర్‌యాదవ్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల కాంగ్రెస్‌నాయకులు ఎండి.అష్జల్‌ఖాన్,యువజన సంఘం సభ్యులు జి.చంద్రశేఖర్‌గౌడ్, డి.వెంకటేశ్‌గౌడ్, టి.చంద్రశేఖర్‌గౌడ్, ఎండి నసీర్, జె.ప్రసాద్, గ్రామ నాయకులు జి.నర్సింగ్‌రావుగౌడ్, కె.బాల్‌రాజ్, పవన్‌ముదిరాజ్, మేడి రవి, బి.వెంకటేశ్, డి.డేవిడ్, తదితరులు పలువురు యువకులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో నేతాజీ జయంతి కార్యక్రమం...

తుర్కపల్లిలోని సేవ్‌ఆల్‌రేచ్‌ఆల్ అనాథాశ్రమంలో నేతాజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిగ్రామంలో ఉన్న సేవ్‌ఆల్‌రేచ్‌ఆల్ అనాథాశ్రమంలో పిల్లల, వృద్ధుల సమక్షంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారులు ఎండి అష్జల్‌ఖాన్ పూలమాలలు ఘనంగ నివాళులు అర్పించారు. దేశస్వాతంత్ర్యంకోసం పోరాడిన మహానీయులు స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ అని ఎండి అష్జల్‌ఖాన్ అన్నారు. ఆంగ్లేయులను ఎదురించిన వారిలో సుభాష్‌చంద్రబోస్ ప్రముఖులు అని అన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించి నేతాజీ ఆశయసాధనకు కృషి చేస్తామన్నారు. నేతాజీ సుభాష్‌చంద్రబోస్ దేశభక్తి యువతకు ఆదర్శంకావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎండి అష్జల్‌ఖాన్‌తోపాటు నాయకులు పి.నర్సింహ్మారెడ్డి, ఎండి అజ్మత్, రాజు, ఆశ్రమసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే జిఎంకు వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు

రైల్వే జిఎంకు వినతిపత్రం ఇస్తున్న వికారాబాద్ బిజెపి నాయకులు

వికారాబాద్ జనవరి 23, ప్రభాతవార్త:

జిల్లాలోని ధారూర్ రైల్వేస్టేషన్‌లో పలురైళ్లను నిలుపాలని కోరుతూ, భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సిఫార్సు మేరకు, సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం అరుణ్ కుమార్‌జైన్, డీజీఎం కోట్ల ఉదయ్‌నాథ్‌కి వికారాబాద్‌జిల్లా బిజెపినాయకులు వినతిపత్రం సమర్పించారు. ధారూర్ రైల్వేస్టేషన్‌లో తాండూర్ ప్యాసింజర్, బీజాపూర్ ఎక్స్‌ప్రెస్, హుబ్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలపాలని, దీంతో ధారూర్ పరిసర ప్రాంతాలప్రజలకు ఎంతోమేలు చేకూరుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. వారి వినతికి రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, నియోజకవర్గ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీమెంబర్ వడ్ల నందు, ధారూర్ మండలపార్టీ అధ్యక్షులు రాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి పాల్గొన్నారు.

ఘణాపూర్‌లో నేతాజీకి ఘననివాళి

నేతాజీకి నివాళులు అర్పిస్తున్న మహేశ్‌గౌడ్ తదితరులు

ఘట్‌కేసర్, జనవరి 23, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్ పవర్‌గ్రిడ్ పద్ద గురువారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు నేతాజీకి నివాళులు అర్పించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజుగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేడ్చల్‌బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ పాల్గొని నేతాజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడు ఆజాద్‌హిందుఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సాయుధపోరాటంద్వారానే దేశానికి స్వాతంత్రం వస్తుందని యువతకు పిలుపునిచ్చి ఆంగ్లేయుల పాలననుంచి విముక్తి కల్గించడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీసర్పంచులు నానవత్‌రూప్‌సింగ్‌నాయక్, బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు గుర్జకుంట నర్సింహ్మా, నాయకులు వేముల గోవర్ధన్‌గౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, తాటికొండ మల్లేశ్‌గౌడ్, గడ్డం శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.